నిరుపయోగంగా ఉన్న బస్సు షెల్టర్‌ను శుభ్రం చేయిస్తున్న కార్యదర్శి, ఉపసర్పంచ్

విశాలాంధ్ర - జికే వీధి : గూడెం కొత్త వీధి రింతాడ గ్రామంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బస్సు షెల్టర్ పంచాయతీ అధికారులు శుభ్రం చేసారు. ప్రయాణికులకు ఉపయోగపడేలా వినియోగంలోకి తీసుకురావాలని జులై 8వ తేదీన జరిగిన పంచాయితీ గ్రామసభలో పలువురు ప్రతిపాదనకి స్పందించిన సర్పంచ్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీ కార్యదర్శి డిడిఓ అరుణ్ కుమార్ సచివాలయం కార్యదర్శి సూర్య ప్రకాష్ ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ దగ్గరుండి బస్ షెల్టర్ ఆవరణలో ఉన్న తుప్పలు చెత్తను పంచాయితీ పారిశుధ్య సిబ్బందితో తొలగించడం జరిగింది. బస్ షెల్టర్ అను కొని ఉన్న టాయిలెట్స్ ని త్వరలో వాటర్ సదుపాయం కూడా కల్పించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. బస్సు షెల్టర్ ఆవరణలో ట్రాక్టర్స్ గాని జెసిబి వాహనాలు పార్కింగ్ చేయరాదని వాహనదారులకు పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ నోటీసు జారీ చేసి హెచ్చరించారు. పంచాయతీ పారిశుధ్య సిబ్బంది బాలరాజు,కన్నబాబు, రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నెల రోజుల పరిపాలన భేష్

- రాజధాని లేని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చరిత్ర కెక్కిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

- తెదేపా నాయకుడు గణపతి

విశాలాంధ్ర - చింతపల్లి : అనుభవమున్న ముఖ్యమంత్రిగా నాల్గవ సారి అధికారం చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు నెల రోజుల పరిపాలన భేష్ అని తెదేపా నాయకుడు గణపతి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో మూడు సార్లు ముఖ్య మంత్రిగా పని చేసిన అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రాన్ని రెండుగా చేల్చినప్పటికీ, 2014లో తాత్కాలిక రాజధానిని ఏర్పాటు చేసుకుని సుపరిపాలన అందించారన్నారు. 2019 లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వం ప్రజా వేదిక కూలకొట్టడం మొదలుకొని, నవరత్నాల పేరుతో ప్రజలను నయవంచనకు గురి చేశారన్నారు. అభివృద్ధిని విస్మరించి వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి సంక్షేమం ముసుగులో సర్వం దోచుకున్నారన్నారు. అధికార గర్వంతో వై నాట్ వన్ సెవెంటీ ఫైవ్ అనే నినాదాన్ని అందుకున్న వైకాపాను వివేకంతో ఆలోచించిన విజ్ఞులైన ప్రజలు సార్వత్రిక ఎన్నికలలో వైకాపాకు సరైన గుణపాఠం చెప్పారన్నారు. గడచిన ఐదేళ్ల మూడు రాజధానుల పల్లవి అందుకుని, రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్లో పరిపాలన సాగించిన ముఖ్య మంత్రిగా వైయస్ జగన్మో హన్ రెడ్డి చరిత్ర కెక్కారన్నారు. ఎన్‌డిఏ కూటమి సారధ్యంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన తెదేపా ప్రభుత్వం అనుభవజ్ఞుడైన నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన నెల రోజులలోనే సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరు భేష్ అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డియస్సీ దస్త్రంపై తొలి సంతకం పెట్టడం మొదలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సామాజిక పెన్షన్ల పెంపు, రాజధాని అమరావతి నిర్మాణ పనుల అమలు, ఉచిత ఇసుక విధానం ఇలా ఎన్నో ప్రజోపయోగ నిర్ణయాలతో ప్రజా రంజక పరిపాలన చేస్తున్న చంద్రబాబు నాయుడు విధానాలను ప్రతి ఒక్కరూ ప్రశంసించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

సోమవారం రంపచోడవరంలో 'మీకోసం'

జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : ఈ నెల 15వ తేదీ సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శుక్రవారం పాడేరు లో జరుగుతున్న మీకోసం కార్యక్రమానికి చింతూరు రంపచోడవరం డివిజన్ల నుండి కూడా ఫిర్యాదుదారులు వస్తున్న నేపథ్యంలో వారికి ఇబ్బంది లేకుండా రంపచోడవరంలోనే ఈ సోమవారం మీకోసం కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులు స్వీకరిస్తామని కలెక్టర్ వివరించారు. ఆయా డివిజన్లోని మండలాల ప్రజలు సోమవారం కలెక్టర్ ను కలిసి ఫిర్యాదులు అందజేయవచ్చని, అందిన ఫిర్యాదులపై తక్షణ పరిష్కారచరల్ చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఉప్పొంగి ప్రవహిస్తున్న కొండ వాగులు..

రహదారులు బంద్... ప్రజలు అవస్థలు

విశాలాంధ్ర - దేవీపట్నం : రెండు మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొండ వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దేవీపట్నం- రంపచోడవరం ప్రధాన రహదారి లో వెలగపల్లి వద్ద సీతపల్లి వాగులో కలిసే కొర్రిగడ్డ కాలువ రెండు రోజులుగా ఉప్పొంగి ప్రవహించటంతో చొప్పకొండ డి ఎన్ పాలెం తదితర మూడు పంచాయతీ లలోని దాదాపు పది గ్రామాలు పైబడి రాకపోకలు బంద్ అయిపోయాయి. ఇటు ఇందుకూరు పేట వద్ద పేట రావిలంక గ్రామాల మధ్య వాగు ఉధృతం గా ప్రవహించటంతో శనివారం రాకపోకలు స్తంభించి జనం ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండగా వరి నాట్లకు రైతులు సమాయత్తం అవుతూ కురుస్తున్న వర్షాలు పట్ల సంతసం వ్యక్తం చేస్తున్నారు శనివారం అర్ధ రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై జన సంచారం స్తంభించింది ఇదిలావుండగా కొండమొదలు పంచాయితీ తాళ్లూరు గ్రామం అక్కడ ప్రజలు ఇంకా ఖాళీ చేయక పోవటం అధికారులకు తలనొప్పి గా మారింది. ఇప్పటికే ఖాళీ చేసిన గ్రామాలకు పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులు తాము గ్రామాన్ని ఖాళీ చేయాలంటే తమకు అందాల్సిన అన్ని రకాల పరిహారాలు తక్షణమే అందించాలని అక్కడి గిరిజనులు పట్టుబడుతున్నారు. ఇది అధికారులకు తలనొప్పి గా మారింది. కళ్ళ బొల్లి మాటలు చెప్పి పోలవరం ముంపు గ్రామాలన్నింటిని ఖాళీ చేయించిన అధికారులు తర్వాత ఆ ఊసే ఎత్తక పోవటం గమనార్హం. అదే పరిస్థితి ఉత్పన్నం కాకుండా పరిహారం ఇస్తేనే ఖాళీ చేస్తామని భీష్మించుకు కూర్చున్నారు. దీంతో ఈ వ్యవహారం అధికారులకు తలనొప్పిగా మారింది.

వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

మండలాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయండి

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బంది అందరూ అప్ర మత్తంగా ఉండాలని, ప్రజలను అప్ర మత్తం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ తన సూచనలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనుకోని సంఘటనలు సంభవిస్తే కలెక్టర్ కార్యాలయమునకు తెలియజేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు.

గుండె పోటుతో వీఆర్వో మృతి

విశాలాంధ్ర - మారేడుమిల్లి : వీఆర్వో మృతితో మండల కేంద్రం లో విషదా ఛాయలు అలుముకున్నాయి. మారేడుమిల్లి గ్రామానికి చెందిన పొడియం శ్రీనివాసు దొర (52) రంపచోడవరం మండలం బందపల్లి లో వీఆర్వో గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించడంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగారు. మృతి చెందిన వ్యక్తికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. వీఆర్వో మృతికి రంపచోడవరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సానుభూతి పరులు వారి ఇంటికి చేరుకొని మృతుడు కుటుంబాన్ని ఓదార్చారు. డివిజన్ వీఆర్వో సంఘ సభ్యులు ఆయన మృతి పై తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సంఘ సభ్యులు రవి, ఆనంద్, శివ, యేసేపు, గుణ, భూషణం, సాయికృష్ణ పాల్గొన్నారు.

గుమ్మగుడలో వైద్య శిబిరం. పలు పంచాయతీల్లో ఫీవర్ సర్వే

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : మండలంలోని అరమ పంచాయతీ గుమ్మగుడలో స్థానిక పీహెచ్‌సి సిబ్బంది వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన పాంగి రాజ్ కుమార్ అనే గిరిజన యువకుడు జ్వరంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆ గ్రామంలో శనివారం సందర్శించిన వైద్య సిబ్బంది ఇంటింటి కెళ్లి, వైద్య పరీక్షాలను నిర్వహించారు. 50 మందికి రక్త పరీక్షలను నిర్వహించగా ఇద్దరు జ్వరంతో, బాధపడుతున్నట్లు, మరి కొంతమంది గజ్జి సోకి ఉన్నట్లు వైద్య సిబ్బంది నిర్ధారించారు. వీరికి ప్రత్యేక వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని. ఎంపిహెచ్ఓ శౌరి తెలిపారు.

పెదవలస గ్రామంలో ఆధార్ సర్వే చేపట్టిన రెవెన్యూ శాఖ సిబ్బంది

విశాలాంధ్ర - జీకే వీధి : బిగూడెం కొత్త వీధి మండలం, పెదవలస గ్రామ పంచాయితీ పరిధిలో గల గ్రామాలలో స్థానిక రెవెన్యూ శాఖ సిబ్బంది, వీఆర్వో గంగాభవాని ఆధ్వర్యంలో పెదవలస పంచాయితీ పరిధిలో గల ప్రతి ఇంటింటా ఆధార్ కార్డు సర్వే చేపట్టారు. అనంతరం పెదవలస కాలనీ వీధిలో అవ్వ - తాతల కష్టాలను దృష్టిలో పెట్టుకొనీ సర్వే చేపడుతున్నట్టు వీఆర్ఏ చెప్పారు. వీ.ఆర్.ఏ గబులంగి శంకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అప్పగించిన ఈ ఆధార్ సర్వే నిమిత్తం విధులు చేపడు తున్నాము అని తెలుపుతూ ఎటువంటి కష్టం వచ్చినా స్థానికంగా రెవెన్యూ శాఖ పరిధి నుంచి ఎప్పుడు అందుబాటులో ఉంటాను అన్నారు. ఈ సందర్భంగా పలువురు అవ్వ, తాతలు తమకి గతంలో మాదిరి పింఛన్లు ఇంటికి తీసుకొచ్చి ఇవ్వాల్సిందిగా కోరారు. సచివాలయంలో అయితే తమకు ఇబ్బంది ఆ ఆవేదన వ్యక్తపరిచారు.

చటకంబ నుండి వై జంక్షన్ రోడ్డు పనులు మొదలు పెట్టాలి

బీజేపీ అరుకు నియోజకవర్గ కో కన్వీనర్ శెట్టిరాజు

విశాలాంధ్ర - అనంతగిరి : మండలంలోని పినకోట, కవర్ల,పెద్దకోట పంచాయితీ పరిధిలో 12 గ్రామాల ప్రజలు కాలినడకే శరణ్యంగా డోలి మోతలే వాహనంగా అష్ట కష్టాలు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ అరుకు నియోజకవర్గం కో కన్వీనర్ శెట్టి రాజు అన్నారు. ఈ విషయం వెలుగులోకి వచ్చిన తర్వాత గత 2020 సంవత్సరాల్లో శ్రమదానంతో గ్రామస్తులు సొంతంగా ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం చేసుకున్న విషయం విధితమే.దీనికి స్పందించిన ప్రభుత్వం 20 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం కోసం 2020 సంవత్సరంలో పనులు మొదలుపెట్టి నేటికీ పనులు పూర్తి చేయకపోవడంతో, గ్రామంలో రావడం పోవడం కాలినడక శరణ్యం అవుతుంది నేటికీ ఆరోగ్య పరిస్థితులు దృష్ట్యా అంబులెన్స్ రావడం లేదు. దావఖానకు వెళ్లాలంటే డోలీలే గతి .డోలి మోతులు పరిస్థితి నేటికీ కళ్ళకు అద్దం పట్టినట్టు కనిపిస్తుంది. రోడ్డు విషయంపై గ్రామస్తులు ఆరాతీస్తే పది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టానని కాంట్రాక్టర్(గుత్తే దారుడు) రికార్డు చూపిస్తున్నారు.వాస్తవాలు వెలుగులకు రావాలంటే అల్లూరి జిల్లా కలెక్టర్,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గ్రామంలో ఒకసారి పర్యటించాలని బిజెపి కో కన్వీనర్ శెట్టి రాజు కోరారు. అప్పుడే కానీ వాస్తవాలు చూసి రోడ్డు పనులు వెంటనే మొదలు పెడతారేమోనని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమానికి బోనూరు జీడిమెట్టా తంగెల్ బంధ గ్రామలాగిరిజనలు పాండవుల సత్యారావు. కొండబాబు బుచ్చన్న సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రైతులకు అవగాహనా సదస్సులు

విశాలాంధ్ర - సీతానగరం : ఈఐడి పారీ లిమిటెడ్, సంకిలి చక్కెర కర్మాగారం ఆధ్వర్యంలో మండలంలోని చెరుకు రైతులకు కామందొరవలస గ్రామంలో అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా చెరుకు సాగులో మెలకువలు, అధిక దిగుబడు మరియు అధిక దిగుబడిని ఇచ్చే కొత్త రకాలను గురించి వివరించారు. రైతులకు ఫ్యాక్టరీ నుంచి ఇచ్చే రాయితీలు మరియు ఎరువులు, కలుపు మందులు గురించి వివరిస్తూ, సుమారుగా ఒక ఎకరానికి అధిక దిగుబదులు 60 టన్నుల వరకు దిగుబడి సాదించేందుకు సలహాలు, సూచనలు తెలియచేసారు. అదే విదంగా రైతుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఇందులో బాగంగా కొత్త వంగడాలు, యాంత్రీకరణ పరికరాలు ప్రదర్శనలో ప్రదర్శించారు. ఈసదస్సులో సీనియర్ ఏవిపి పట్టాబిరామిరెడ్డి, ఆర్ డి హెడ్ షణ్ముగసుందరం, కేన్ హెడ్ జె. రాజేంద్రన్, ఎక్స్ టేన్షన్ ఏజిఎం రమేష్, చెరుకు సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌పై అక్రమంగా కేసు నమోదు కక్ష సాధింపు చర్యే

మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు అక్రమంగా పెట్టిన కేసు కక్షపూరితమైన చర్యఅని మాజీ శాసన సభ్యులు అలజంగి.జోగారావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షాత్తూ సుప్రీంకోర్టు తప్పు పట్టినా, అప్పటి ఎంపీ రఘురామ ఫిర్యాదులో వాస్తవం లేదని తేల్చి చెప్పినా, ఆ కేసు అప్పుడే కొట్టివేసినా మళ్లీ ఈ ప్రభుత్వం నిస్సిగ్గుగా, మూడేళ్ల తర్వాత సీనియర్ ఐపీఎస్‌లతో పాటు, జగన్ మోహన్ రెడ్డి పైనా, వైద్యుల పైన ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయడం కేవలం జగన్మోహన్ రెడ్డిని అధికారులపైన తెలుగు దేశం ప్రభుత్వం చేస్తున్న హేయమైన చర్య అన్నారు.పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసి పుచ్చినా, మూడేళ్ల తర్వాత మళ్లీ రఘురామ ఫిర్యాదు చేస్తే, అందులో ప్రస్తావించిన వారందరిపైనా ఇప్పుడు కేసు నమోదు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు.అసలు ఈ కేసులో జగన్ మోహన్ రెడ్డి ఎలా ముద్దాయి అవుతారని ప్రశ్నించారు.పరిపాలించే వ్యక్తి మారితే రాజ్యాధికారం కూడా మారుతుందా అన్నారు.గతంలో ఈ కేసులో 77 రోజుల తర్వాత సాక్షులను విచారించడమే సరికాదని తేల్చి చెప్పిందని అలాంటప్పుడు మూడేళ్ళ తర్వాత విచారిస్తే ఏం జరుగుతుందన్నారు. రఘురామ కృష్ణంరాజు గత నెల 11న ఈ మెయల్ ద్వారా గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేస్తే అంతకు ఒక రోజు ముందే జూన్ 10వ తేదీనే పోలీసులు లీగల్ ఒపీనియన్‌కు ఎలా వ్రాశారన్నారు.అంటే రఘురామ ఫిర్యాదు చేస్తారని పోలీసులు ముందుగానే కల గన్నారా ఫిర్యాదు రిపోర్టు రాక ముందే లీగల్ ఒపీనియన్‌కు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.

నెలాఖరులోగా ఫీజులు చెల్లిస్తాం

విశాలాంధ్ర వార్తకు, ఏఐఎస్ఎఫ్ పోరాటానికి దిగివచ్చిన రవీంద్ర భారతి యాజమాన్యం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పాఠశాల లేకుండా అడ్మిషన్ల పేరుతో ఫీజులు వసూలు చేసిన రవీంద్ర భారతి పాఠశాలపై విశాలాంధ్ర దిన పత్రికలో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే.ఈ కథనంపై ఏఐఎస్ఎఫ్ జిల్లా విద్యాశాఖ అధికారులు కార్యాలయం ఎదుట పోరాటం చేసి అనంతరం రవీంద్ర భారతి యాజమాన్యంతో చర్చించడం జరిగింది.ఈ విషయంపై డిప్యూటీ డి.ఈ.ఓ సంబంధిత పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులను విచారించారు. అనంతరం ఆ రిపోర్టును జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు.ఫీజులు వసూలు చేసి పాఠశాలను ఎత్తివేయడంపై సంబంధిత రవీంద్ర భారతి యాజమాన్యం సమాధానం చెప్పాలని విద్యాశాఖ అధికారి ఆదేశించడంతో విశాఖపట్నం నుంచి రవీంద్ర భారతి డీన్, అకౌంటెంట్ తదితర సిబ్బంది శనివారం పార్వతీపురం చేరుకుని ఫీజులు చెల్లించిన తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు.ముందుగా జరిగిన తప్పుకు తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు అడ్మిషన్ల కొరకు టీచర్ల కు నగదు చెల్లించిన విషయం వాస్తవమేనని, అంతేకాకుండా ముగ్గురు తల్లిదండ్రులు పాఠశాలకు డిపాజిట్ రూపంలో మూడు లక్షల రూపాయలు చెల్లించారని, ఆ డిపాజిట్లతోపాటు 73 మంది పిల్లలకు సంబంధించిన అడ్మిషన్ ఫీజులు ఈనెల చివరిలోపు ఏఐఎస్ఎఫ్ సమక్షంలో చెల్లించడం జరుగుతుందని అంగీకార పత్రం వ్రాసి తల్లిదండ్రుల వద్ద సంతకాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు విశాలాంధ్ర దినపత్రికకు, ఏఐఎస్ఎఫ్ నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డాక్టరుపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో ఫోరెన్సిక్ డాక్టర్‌గా పనిచేయుచున్న డా. ఎంకెవి సంజీవ నాయుడును జిల్లా ఆసుపత్రి నుండి పంపించాలని కోరుతూ జిల్లా ఆసుపత్రి సూపరెంటెండెంట్ డా. బి.వాగ్దేవి ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి వైద్యులతో కలసి పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డా. వాగ్దేవి మరియు జిల్లా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో ఫోరెన్సిక్ వైద్యునిగా పనిచేయుచున్న డా. ఎంకెవి సంజీవ నాయుడు ప్రవర్తన వలన మా ఆసుపత్రిలో పనిచేయుచున్న మాఅందరం తీవ్రఇబ్బందులు, మనోవేధనకు గురౌతున్నామని అతని వలన మా అందరికీ ఎంతో మానసిక క్షోభను అనుభవిస్తున్నామని అతను మా అందరికీ అనవసరంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఆసుపత్రి యొక్క అఫీషియల్ వాట్సాప్ గ్రూప్లో ఇష్టం వచ్చినట్లుగా దురుద్దేశ్యంతో ముఖ్యంగా మహిళలను, ఇతర సిబ్బందిని ఉద్దేశిస్తూ తీవ్ర పదజాలాలతో నోటికి ఇష్టం వచ్చినట్లు మెసేజ్‌లు పెడుతున్నారని, ఎన్ని సార్లు ఎంతో మంది సిబ్బంది, డాక్టర్లు, మెడికల్ సూపరింటెండెంట్ వారించినను అతని ప్రవర్తనలో ఏ రకమైన మార్పు లేదని అన్నారు. ఈ డాక్టర్ ప్రవర్తన వలన మా యొక్క వృత్తిలో మేము నిమగ్నం కాలేక పోతున్నామని, ఎంతగానో మానసిక క్షోభను అనుభవిస్తూ మా యొక్క విధులు నిర్వహించడానికి చాలా ఇబ్బందిగా ఉందని ప్రశాంతమైన వాతావరణాన్ని కోల్పోతున్నామని, గతంలో కూడా ఇతనిపై దర్యాప్తు కొరకు జిల్లా కలెక్టర్ వారు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కమిటీని వేయడం కూడా జరిగిందని కానీ దానియొక్క నివేదిక ఏమైందో కూడా ఇప్పటివరకు తెలియదన్నారు. కావున తమరు దయవుంచి డా.ఎంకెవి సంజీవ నాయుడును జిల్లా ఆసుపత్రి నుండి పంపించి మా అందరికి బాధల నుండి విముక్తి కలిగించవలసిందిగా కలెక్టర్ ను కోరారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. శ్యామల, జిల్లా ఆసుపత్రిలోని వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఎన్జీఓ అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్, వైద్య సిబ్బంది, ట్రైనీ సిబ్బంది పాల్గొన్నారు.

కోటిపాం, సీతానగరం నదులపై కొత్తవంతెనలు నిర్మించాలి

ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా సందర్శన చేయాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లాలోని అత్యంత కీలకమైన సీతానగరం, కోటిపాంగ్రామాల వద్దఉన్న నదులపై కొత్త వంతెననలను నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోరంగి మన్మధరావు, సహాయ కార్యదర్శి తోట జీవన్నలు డిమాండ్ చేసారు. శనివారం సీతానగరం, కోటిపాంగ్రామాలవద్ద ఉన్న పాత బ్రిడ్జి లను సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో సీతానగరం, కోటపాం గ్రామాలవద్ద సువర్ణముఖి, జంఝావతి నదులపై ఉన్న రవాణా బ్రిడ్జిలు చాలా పురాతనమైనవన్నారు, ఈబ్రిడ్జిలుబ్రిటిష్ వారిహయాంలో నిర్మించినవని, ఎక్కువకాలం మన్నికలో ఉండడం వలన బలహీన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. బ్రిటిష్ వారు మన దేశాన్ని వదలిపెట్టి సుమారు 75సంవత్సరాలు అవుతున్నా, కొత్త వంతెనలు నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విశాఖపట్నం, విజయనగరం నుండి ఈవంతెనలు మీదుగా ఒరిస్సా, చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ పోయే ప్రధానమైన రహదారి కావడంతో నిరంతర ఎక్కువ వాహనాల రద్దీ లారీలతో రవాణా ఎక్కువగా ఉండడం వలన కాలం చెల్లిని బ్రిడ్జిలను ఇంకా వాడుకలో ఉండడం శ్రేయస్కరం కాదని అభిప్రాయపడ్డారు.ఈకాలం చెల్లిన బ్రిడ్జిలకు ఆకస్మాత్తుగా జరగరాని నష్టం జరిగితే అంతర్రాష్ట్ర సంబంధాలు పూర్తిగా పోతా యన్నారు. సీతానగరం వంతెన కూడా మరమ్మతులకు లోనుఅవడం, కొత్త వంతెన పనులు నిధులు కొరతతోనిర్మాణం నిలిచిపోవడం వలన రానున్న రోజుల్లో అకస్మాత్తుగా వంతెనకు ఏదైనా పరిస్థితి తలెత్తితే జిల్లాలమధ్య సంబంధాలు కూడా పూర్తిగా నిలిచి పోతాయన్నారు. దీంతో ప్రజా రవాణాకు తీవ్రమైనా ఆటంకం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కేంద్ర ,రాష్ట్రాలలో ఎన్ డి ఏ ప్రభుత్వం ఏర్పడి ఉండటంతో ఈప్రాంత శాసనసభ్యులు,జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఈరెండు గ్రామాలవద్ద నదులపై పాత బ్రిడ్జిల స్థానంలో కొత్త బ్రిడ్జి లను నిర్మించి ప్రజారవణాకు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.కొత్త బ్రిడ్జిలునిర్మించేవరకూ సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమానికి సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ రెండు వంతెనలు అత్యంత కీలకమని తక్షణమే దీనిపై ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టి సారించి ఒకసారి ఆవంతెనల పరిస్థితులు సందర్శించి దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇదిలాఉండగా దీంతోపాటు కొమరాడ మండలంలోని అర్తాం నుండి రాయగడ వైపు వెళ్లే రహదారి కూడా గోతులమయం కావడంతోపాటు, జియ్యామ్మవలస మండలంలోని పెదమేరంగి కూడలు వద్ద మూడేళ్లుగా గుంతలతో కూడిన రోడ్డు నిర్మాణం కూడా చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. రహదారుల నిర్మాణంపై ఎన్ డి ఏ ప్రభుత్వ పాలకలు ప్రత్యేక దృష్టి సారించి మరమ్మత్తులతోపాటు కొత్త రోడ్లను నిర్మాణాలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

బెహరా సురేష్ కుటుంబానికి జనసేనపార్టీ నాయకుల సహాయం

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం పట్టణంలోని 12వ వార్డుకుచెందిన బెహర సురేష్ కుటుంబానికి జనసేనపార్టీ అండగా నిలిచింది. రెండు నెలల క్రితం బెహర సురేష్ అనారోగ్యం కారణంగా చనిపోయారు. ఆయనకి భార్య తులసి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో 12వ వార్డుజనసేన నాయకులు రెడ్డినాగరాజు, వహాబ్ లు సురేష్ కుటుంబ పరిస్థితిని పార్టీ సీనియర్ నాయకులు చందక అనీల్, సిరిపురపు గౌరీ, మనెపల్లి ప్రవీణ్, భమిడిపాటి చైతన్య, కడగల శ్యాంసుందర్, యాసిన్ బాబా, బ్రమ్మాజీ, ఎడ్ల నరేష్ , గణేష్ దృష్టికి తీసుకొని రావడంతో వారికి సహాయంగా ఉంటామని చెప్పి నిత్యావసర సరుకులు, గ్యాస్ బండ, కొంత నగదును జనసేనపార్టీ తరుపున సురేష్ కుటుంబ విషయాన్ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి కూడా తీసుకొని వెళ్ళామని,ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని మాటిచ్చారని చెప్పారని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నేడు పరిశినాయుడు మాస్టారుకు ఘన సత్కారం

విశాలాంధ్ర - పార్వతీపురం : గరుగుబిల్లి మండలశాఖ ఆధ్వర్యంలో నేడు ఏపీటిఎఫ్ విద్యా సదస్సులో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రముఖ నక్షత్ర కళాకారుడు పల్లవరిచినాయుడును నఖచిత్ర కళాప్రవీణ అనేబిరుదుతో సత్కరిస్తున్నట్లు ఏపీటీఎఫ్ నాయ కులు తెలిపారు. సదస్సు నిర్వహించే స్థలానికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సీనియర్ కార్యకర్త కీర్తిశేషులు గుంట్రెడ్డి కృష్ణం నాయుడు నామకరణం చేస్తూ ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. నేటి కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండల సభ్యులు పాకలపాటి రఘువర్మ ముఖ్యఅతిథిగా విచ్చే స్తారని, పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో గరుగుబిల్లి మండలశాఖ అధ్యక్ష ,ప్రధానకార్యదర్శులు సన్యాసిరావు, మహేశ్వరరావు సబ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

విశాలాంధ్ర
పేజి : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
ఆదివారం 14, జూలై 2024

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - బెలగాం : లారీ ఢీ కొని వ్యక్తికి గాయాలైన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మునిసిపల్ బెలగాం వివేక్ కాలనీకి చెందిన కయినీ కరోతు శ్రీరామంజనేయ వర్మ (అంజి) సివిఆర్ న్యూస్ ఛానెల్ రిపోర్టర్ గా పని చేస్తున్నాడు. శనివారం ఉదయం తన పల్సర్ మోటార్ సైకిల్ పై బెలగాం నుండి పాత బస్టాండ్ వైపు వెళ్తుండగా మార్గ మధ్యలో బెలగాం సూర్య బుక్ స్టోర్ కు కోణార్క్ స్వీట్ షాపుకు మధ్యలో మెయిన్ రోడ్డు పైకి వచ్చేసరికి నర్సిపురం వైపు నుండి కొమరాడ వైపు వస్తున్న కంటైనర్ లారీ వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో వర్మ తలకు తీవ్ర గాయా లయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. తలకు బలమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నం రిఫర్ చేశారు. పార్వతీపురం పట్టణ పోలీసులు వివరాలు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏసిడిపిఓ రామలక్ష్మి, సూపర్వైజర్ సత్యవతితో కలిసి గ్రామానికి వెళ్లి బాలికల తల్లిదండ్రులకు అవగాహన

విశాలాంధ్ర కథనానికి విశేష స్పందన, స్పందించిన ఐసిడిఎస్ సిడిపిఓ రమణి

విశాలాంధ్ర - చింతపల్లి : తల్లిదండ్రులున్నా వారి ఆలనా పాలనకు నోచుకోని బాలికలు అనే విశాలాంధ్ర కథనానికి విశేష స్పందన వచ్చింది. మండలంలోని బెన్నవరం పంచాయతీ పోతురాజు గుమ్మలు గ్రామానికి చెందిన ఇద్దరు బాలికలు పుట్టుకతోనే మూగ, చెవుడు సమస్యలతో ఇబ్బంది పడడమే గాక తల్లిదండ్రుల ఆలనా పాలనకు నోచుకోకపోవడంతో గొచ్చపల్లి గ్రామానికి చెందిన తమ మేనమామ సంరక్షణలో ఉంటూ సదరం సర్టిఫికెట్ కోసం చింతపల్లి రావడంతో విషయం తెలుసుకున్న విశాలాంధ్ర పాత్రికేయుడు ఆ విషయాన్ని (సమస్య) కథనంగా ప్రచురించడంతో అధికార యంత్రాంగం స్పందించింది. స్థానిక సమగ్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిని రమణి ఆధ్వర్యంలో ఏసీ డిపిఓ రామలక్ష్మి, సూపర్వైజర్ సత్యవతి లు పోతురాజు గుమ్మల చేరుకుని సమస్యపై ఆరా తీశారు. బాలికల తల్లిదండ్రులతో మాట్లాడారు. వారు కూడా ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో సతమతం అవుతున్న కారణంగా బాలికలను మేనమామ సంరక్షణలో ఉంచడం జరిగిందని, స్థానిక పాఠశాలలో వైశాలి నాలుగవ తరగతి, పాప మూడవ తరగతి చదువుతున్నారని పుట్టుకతోనే మూగ, చెవుడు సమస్యల కారణంగా బాలికలు ఇబ్బంది పడుతున్నారని, పెన్షన్ నిమిత్తం బాలికలకు సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేయడం జరిగిందని పిల్లల మేనమామ సత్తిబాబు తెలుగు పరిచినట్లు సిడిపిఓ రమణ వివరించారు. ఆ బాలికల పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారికి మేలు జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా వారికి ఆమె హామీ ఇచ్చారు.

ప్రజల దాహార్తిని తీర్చే పెద్ద పైపునకు పెనుగండం

తేలికపాటి వర్షానికి సైతం బురదమయంగా మారుతున్న పెద్ద పైపు రక్షిత త్రాగునీరు కలుషితం కావడంతో ప్రబలుతున్న వ్యాధులు. పట్టించుకోని పాలకులు, అధికారులు

విశాలాంధ్ర - చింతపల్లి : ఒకప్పటి శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన చింతపల్లిలో త్రాగునీటి సమస్య తాండవిస్తుంది. తరాలు గడుస్తున్న, ఎన్నో ప్రభుత్వాలు ఏలుబడి చేసిన చింతపల్లి మండల కేంద్రంలోని ప్రజలకు పెద్ద పైపు ఊట నీరే దివ్య ఔషధం. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఈ ఊట నీటి గెడ్డను అభివృద్ధి పరచడంలో అటు పాలకులు, ఇటు అధికారులు వైఫల్యం చెందారనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. ప్రతి ఇంటికి బోరు మోటారు ఉన్నప్పటికీ గ్రామంలోని అధిక శాతం జనాభా పెద్ద పైపు ఊట జలాన్నే త్రాగునీటికి ఉపయోగిస్తారు. అటువంటి పెద్ద పైపు ఊటనీరు బోర్ల నిర్మాణం కారణంగా అడుగంటే స్థాయికి చేరింది. అయినప్పటికీ గ్రామస్తులంతా రక్షిత త్రాగు జలంగా నేటికీ ఈ నీటినే వినియోగిస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా ఈ ఊట జలం కలుషితమై రక్షిత నీరు కాస్తా, బురద నీరుగా వస్తుంది. గ్రామీణ నీటిపారుదల శాఖ, పంచాయతీ అధికారులు, పాలకవర్గం గ్రామంలో త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో ఇటువంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాలకులు అధికారులు పలుమార్లు పెద్ద పైపును సందర్శించి దానిని అభివృద్ధి చేస్తామని ప్రకటనలు గుప్పించడం తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని, నేడు తేలికపాటి వర్షాలు కురిసినప్పటికీ పెద్ద పైపు ఊట జలం పూర్తిగా బురదమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత్యంతరం లేని ప్రజలు బురద నీరు తాగితే విష జ్వరాల బారిన పడే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా గ్రామీణ నీటిపారుదల శాఖ, పంచాయతీ అధికారులు, పంచాయతీ పాలకవర్గం, పంచాయతీ పాలకవర్గం, ప్రత్యేక చొరవ తీసుకుని పెద్ద పైపు ఊటగెడ్డ జలాన్ని రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జిల్లా ఆసుపత్రిలో నేత్ర వైద్య సేవలు వినియోగించుకోవాలి

జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు

విశాలాంధ్ర - బెలగాం : జిల్లా ఆసుపత్రిలో నేత్ర వైద్య సేవలు వినియోగించుకొని కంటి చూపును కాపాడుకోవలసినదిగా జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు కోరారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఆరోగ్య సురక్ష మరియు కంటి వెలుగు కార్యక్రమంలో బాగంగా జిల్లాలో వున్న సచివాలయం పరిధిలో వున్న గ్రామాలలో గతంలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరాలలో నేత్ర పరీక్షలు చేసి కేటరాక్ట్ (అంతర కుసుమం) టేరిజియం (కొయ్యకండ) గుర్తించిన వారికి జిల్లా ఆసుపత్రి నేత్ర వైద్య విభాగంలో రోజూ వారి కంటి పరీక్షలలో శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించిన వారికి ఉచితంగా జిల్లా ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నేత్ర వైద్య నిపుణులు డా. వెంకటేష్ నిర్వహిస్తున్నట్లు మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. వీరందరికీ ఉచిత వసతి, భోజనం, కళ్ళజోళ్ళు, మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు పూర్తి అయి ఇంటికి వెళుతున్న రోగులకు ఆసుపత్రి నేత్ర వైద్య అధికారి శ్రీనివాసరావు పలు సూచనలు, జాగ్రతలు వివరించారు. జిల్లా ఆసుపత్రిలో మాలాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యతను తీసుకొని మాకు దగ్గర వుండి అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థకు రోగులు ధన్యవాదాలు తెలిపారు.

రీడర్ న్యూస్ రిపోర్టర్ రామ్మోహన్ మృతి

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం, విజయ నగరం జిల్లాలో సీనియర్ రిపోర్టర్ రీడర్ న్యూస్ మ్యాగజైన్ రిపోర్టర్ రామ్మోహన్ (52) మృతిచెందారు. కొమరాడ మండలం కూనేరుగ్రామానికి చెందిన కె.రామ్మోహన్ విజయనగరం జిల్లాలోని 8 మంది పత్రికమిత్రులతో కలిసి తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. తిరుగుప్రయాణంలో నెల్లూరు వద్దకువచ్చే సమయానికి రాత్రి 1గంట సమయంలో గుండెపోటు లక్షణాలు కనిపించడంతో వెంటనే తనకుతెలిసిన మిత్రుడు, ఒంగోలు ఈటీవీ స్టాఫ్ రిపోర్టర్ రవికృష్ణకు ఫోన్ చేయగా ఆయన స్టేషన్ కు వచ్చి రామ్మోహన్ ను ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా రామ్మోహన్ మృతి చెందారు. దీంతో ఈటీవీ స్టాఫ్ రిపోర్టర్ రవికృష్ణ అంబులెన్స్ ఏర్పాటు చేసి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించే ఏర్పాట్లు చేశారు. మృతదేహంతోపాటు రాష్ట్ర యూనియన్ నాయకులు అవనాపు సత్యనారాయణ మరికొంతమంది మిత్రులుకలిసి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొనిరాగా శనివారం సాయంత్రం అంత్యక్రియలు కూడా నిర్వహించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మంచివ్యక్తిగా రామ్మోహన్‌కు పేరున్నది. స్వంతంగా రామ్మోహన్ అతని బందువుతో కలిపి రీడర్ న్యూస్ మ్యాగజైన్ ను నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రత్యేక సంచికల పేరిట ప్రకటనలువేస్తూ స్నేహపూర్వక వాతావరణంలో ప్రజాప్రతినిధులతోనూ, అధికారులతో ఉండటంవలన తనలక్ష్యాలను నెరవేర్చుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో ఆయన విశాఖసమాచారం, కలింగసీమ వంటిపత్రికలకు రిపోర్టర్ గా పనిచేసేవారు. గత 20ఏళ్లుగా ఆయన పత్రికారంగంలో పనిచేస్తున్నారు. ఈ నెల 10న పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర పుట్టినరోజు సందర్భంగా ఆయన ప్రత్యేక సంచికను కూడా వేయగా అందరిసమక్షంలో స్పెషల్ ప్రారంభం చేసిననంతరం ఆయన తిరుపతి వెళ్లారు. తిరుగుప్రయాణంలో మృతి చెందడం విజయనగరం, పార్వతీపురం జిల్లాల పత్రికా విలేకరుల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రామ్మోహన్ మృతి పట్ల విజయనగరం పార్వతీపురం డిపిఆర్ఓలు రమేష్లు, ఐజేయు కౌన్సిల్ మెంబర్ గంగి శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజె జిల్లా కార్యదర్శి అల్లువాడ కిషోర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సుధాకర్, శ్రీనివాసరావు, పత్రిక విలేకరుల మంతిని రమేష్, ఆర్వీఎస్ కుమార్, గోపాల్, రాజు, అనంత్, శంకర రావు,చిన్నారావు,సత్యానంద్, దివానీ, వంశీ, దాలినాయుడు, శంకరరావు, సతీష్, రాఘవ, మన్మథరావు, పురుషోత్తమ, రవికుమార్ తదితరులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీగా ఎస్వీ మాధవరెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా నూతనఎస్పీగా ఎస్వీ మాధవరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. ఆయన ఇంతవరకు శ్రీ సత్యసాయి జిల్లాలో ఎస్పీగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీ చేశారు. ఇంతవరకు ఇక్కడ ఎస్పీగా పనిచేస్తున్న విక్రాంత్ పాటిల్ ను కాకినాడ జిల్లా ఎస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత మొదటి జిల్లాఎస్పీగా విద్యాసాగర్ నాయుడు, రెండవ ఎస్పీగా విక్రాంత్ పాటిల్ పనిచేయగా, నేడు మూడవ ఎస్పీగా మాధవరెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్ గత ఏడాది ఏప్రిల్ నెలలో బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడమే గాక, అసాంఘిక కార్యకలాపాలు నివారణకు తనదైన కృషిని చేశారు. తోటి ఉద్యోగులను గౌరవిస్తూ వారందరి సహాయ సహకారాలతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేశారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేయించడంలో ప్రత్యేకశ్రద్ధ వహించారు. విక్రాంత్ పాటిల్ భార్య ఎం.దీపిక కూడా విజయ నగరం ఎస్పీగా గత రెండు న్నరేళ్ళుగా పనిచేసి మెరుగైన సేవలను అందజేశారు. ఆమెకు నుండి అనకాపల్లిజిల్లా ఎస్పిగా బదిలీ చేస్తూ ఈ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఇద్దరు భార్యాభర్తలు ఉమ్మడి జిల్లాలో మంచి అధికారులుగా పేరు తెచ్చుకున్నారు.

టీడీపీ నాయకుడ్ని పరామర్శించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర - పాచి పెంట : తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముఖి సూర్యనారాయణ ను రాష్ట్ర శ్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి శనివారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యం బారన పడి విశాఖపట్నం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగృహానికి మాతుమూరు చేరుకున్న ముఖి సూర్యనారాయణ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సూర్యనారాయణ పరామర్శించిన మంత్రి సంధ్యారాణి రెండవసారి ఇంటికి వచ్చి యోగక్షేమాలు తెలుసుకోవడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఏం భయపడొద్దు అని మంచివారికి మంచే జరుగుతుందని అన్నారు. పార్టీ కోసం ఆరోగ్య పరిస్థితిని కూడా లెక్కచేయకుండా పనిచేసిన సూర్య నారాయణ అనారోగ్యానికి గురి కావడం బాధాకరమని అన్నారు .ఆరోగ్య పరిస్థితి పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్ మిర్తి వలస సర్పంచ్ కొత్తల సత్యవతి తోపాటు మండలంలో గల పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

కిడ్నీ వ్యాదు గ్రస్తున్ని ఆదుకోవాలని ఎమ్మెల్యేకి వినతి

విశాలాంధ్ర - ఎటపాక : కిడ్నీ వ్యాధి గ్రస్తున్ని ఆదుకోవాలని రంప చోడవరం ఎమ్మెల్యే మిరియాలు శిరీషకు ఎటపాక మండలం కాపవరం గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధి బాధితులు టీడీపి సీనియర్ నాయకులు బొళ్ళ పుల్లయ్య ఆధ్వర్యంలో వినతి అందించారు. కిడ్నీ వ్యాధి గ్రస్తునికి సీఎంఆర్ఎఫ్ సహాయ నిధికి సిఫారస్ మిరియాల శిరీష దేవి సానుకూలంగా స్పందించి వారికి అన్ని విధాల ఆదుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు.

బిల్లబంధ ఆక్రమణపై అధికారులు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : బిళ్ళ బంద అక్రమ పై రెవెన్యూ అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని ఈ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బిళ్ళబంద ఆక్రమిత ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు గొర్లి వెంకటరమణ, పాకల సన్యాసిరావు,బంకురు సూరిబాబు, సంచాన ఉమా మాట్లాడుతూ బిళ్ళ బంధ ప్రాంతాన్ని కొంతమంది రాజకీయ అధికారుల వలుకుబడితో అబ్సర్వ్ చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తు న్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్న మున్సిపాలిటి,రెవిన్యు, ఇరిగేసన్ డిపార్ట్ మెంట్లు చర్యలు చేపట్టక పోవడం అన్యాయమన్నారు. బిల్లబంద సర్వే నెంబరు:-119/12 లో 38 సెంట్లు 120/2 లో 50 సెంట్లు, గోపసాగరం చెరువు నుండి,బిల్లబంద గోర్జ సర్వే నెంబరు:-123 లో 32 సెంట్లు124 లో 54 సెంట్లు బిల్లబంద, గోర్జ కలిపి 1.74 సెంట్లు ప్రభుత్వానిది చూపించాల్సిన బాధ్యత అధికారుల దేన న్నారు. అన్నార త్వరలో దీనిపై కార్యాచరన రూపొందిస్తామని అన్నారు.

నెల్లిపూడి వాగులో వ్యక్తి గల్లంతు

విశాలాంధ్ర - గంగవరం : పాతరామవరం నెల్లిపూడి గ్రామాల మధ్య కొండ వాగు వద్ద కొత్తపల్లి వైపు నుండి నీలం రంగు స్కూటీతో ఓ వ్యక్తి నెల్లిపూడి వస్తూండగా ఆ వ్యక్తి బైక్‌తో సహా వంతెన నుండి వాగులోకి పడిపోయి గల్లంతు అయినట్లు గంగవరం ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు ఎస్సై తెలిపారు. ఆ వ్యక్తి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. వాగులో గాలింపు చర్యలు చేపట్టగా బైక్ లభ్యమైందిని ఎస్సై తెలిపారు. ఆ బైక్ ఆధా రంగా చూస్తే గంగవరం మండలం గౌరగుమ్మి గ్రామానికి చెందిన లోతా మోహనరావు (45)గా అనూమనిస్తున్నారు. . తహసీల్దార్ సత్య సులోచన ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఫయాజ్‌భాషా, విఆర్వో అప్పలకొండ వాగు వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వర్షాలు పడుతున్న సమయంలో వాగుల వద్ద దాటే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ, పోలీసు సిబ్బందిని గస్తీ ఏర్పాటు చేశామని ఆర్ఐ జిలానీ తెలిపారు. బైక్ లభ్యం కాగా వాగులో గల్లంతు అయిన వ్యక్తి కోసం ఇంకా గాలింపు చర్యలు జరుగుతున్నాయ.

గడ్డిమందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బెలగాం : గడ్డిమందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా వంగర మండలం పెదరాజుల గుమడ గ్రామానికి చెందిన రెడ్డి కృష్ణ మూర్తి (46) గడ్డి మందు తాగి చెరుకు గుడ్డి దగ్గర పడి ఉండగా అతని అన్న రెడ్డి కుర్మినాయుడు చూసి 108 అంబులెన్సులో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకోని వచ్చి జాయిన్ చేశారు. ఆసుపత్రి వైద్యులు చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం రిఫర్ చేశారు. అంబులెన్స్ లో తరలిస్తుండగా మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రి మార్చ్యురీకి తరలించారు. మృతుడు మరణానికి కారణాలు తెలియాల్సి ఉంది.

గాబుమందు తాగిన వ్యక్తికి అస్వస్థత

విశాలాంధ్ర - బెలగాం : గాబుమందు తాగి వ్యక్తి అస్వస్థతకు గురైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పార్వతీపురం మండలం సుడిగాం గ్రామానికి చెందిన తుమరాడ గౌరునాయుడు భూమి గొడవలో తన చెల్లెలు కోరాడ రావణమ్మ, ఆమె అల్లుడు ఎడ్ల నరేష్ లు ఇబ్బంది పెట్టడంతో మనస్థాపం చెంది గాబు మందు త్రాగాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే 108 వాహనంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకోని రాగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు.